సాక్షి

శ్రీసత్యసాయి జిల్లా

బుధవారం, 22, నవంబర్, 2023



తగ్గిన నీటిమట్టం

తుంగభద్ర జలాశయంలో నీటిమట్టం 20 టీఎంసీలకు పడిపోయింది. మంగళవారం డ్యాంలో 1598.94 అడుగులతో 20.185 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉంది.



టమాట కిలో రూ.24

కక్కలపల్లి మండీలో మంగళవారం కిలో టమాట గరిష్ట ధర రూ.24 పలికింది. కనిష్టం రూ.10, సరాసరి రూ.16 ప్రకారం క్రయ విక్రయాలు జరిగాయి.

గరిష్టం/కనిష్టం
33.1°/19.3°

జిల్లాలో మంగళవారం పగలు, రాత్రి ఉష్ణోగ్రతలు స్థిరంగా నమోదయ్యాయి. వాతావరణం మేఘావృతమైంది. ఉదయం పూట చలి వాతావరణం పెరిగింది. గంటకు 4 నుంచి 6 కిలో మీటర్ల వేగంతో ఈశాన్యం దిశగా గాలి వీచింది.

న్యూస్‌రీల్

'పురం' మార్కెట్‌యార్డుకు నూతన పాలకవర్గం




చైర్‌పర్సన్ ఫిర్దోస్‌బాను, వైస్ చైర్మన్ మహేంద్రనాథ్

హిందూపురం: హిందూపురం మార్కెట్ యార్డు నూతన పాలకవర్గాన్ని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ చిరంజీవ్ చౌదరి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్‌గా ఫిర్దోస్‌భాను, వైస్ చైర్మన్‌గా మహేంద్రనాథ్‌ను నియమించారు. అలాగే యార్డు కార్యవర్గ కమిటీ సభ్యులుగా కె.ఆరతీ, ఎస్.ప్రసాద్, సీకే తిప్పన్న, యు.లక్ష్మీదేవి, కె.కళ్యాణీబాయి, ఎన్.సుశీలమ్మ, కె.రాఘవేంద్రరెడ్డి, డి.అనసూయమ్మ, ఏ.నాగలక్ష్మమ్మ, ఎంఆర్ స్వాతిరాజ్, ఎస్.మహబూబ్‌బాషా, డీఏ గురుమూర్తిలకు అవకాశం కల్పించారు. గౌరవ అధ్యక్షులు స్థానిక ఎమ్మెల్యే, చిలమత్తూరు పీఏసీఎస్ ప్రెసిడెంట్, జిల్లా అగ్రి ట్రేడ్ మార్కెటింగ్ ఆఫీసర్, అగ్రికల్చర్ ఏడీ, హిందూపురం మున్సిపల్ చైర్‌పర్సన్‌లు ఉంటారు. కమిటీ ఏడాదిపాటు కొనసాగుతుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

దూరవిద్య ఎంఏ ఫలితాల విడుదల




ఫలితాలను విడుదల చేస్తున్న ఎస్కేయూ వీసీ రామకృష్ణారెడ్డి

అనంతపురం: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం దూర విద్య ఎంఏ నాలుగో సెమిస్టర్ ఫలితాలను వీసీ ప్రొఫెసర్ మాచిరెడ్డి రామకృష్ణారెడ్డి మంగళవారం విడుదల చేశారు. ఎంఏ హిస్టరీలో ఇద్దరు, పొలిటికల్ సైన్సెస్‌లో 12, ఎకనామిక్స్‌లో 10, ఇంగ్లిష్‌లో 43, సోషియాలజీలో 21, రూరల్ డెవలప్‌మెంట్‌లో 8 మంది ఉత్తీర్ణులయ్యారు. రీవాల్యుయేషన్ చేయించుకోదలచిన వారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చెల్లించాల్సి ఉంటుంది. రీవాల్యుయేషన్ దరఖాస్తుకు డిసెంబర్ 11 చివరి తేదీగా నిర్దేశించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎంవీ లక్ష్మయ్య, డైరెక్టర్ ఆఫ్ ఎవాల్యుయేషన్స్ ప్రొఫెసర్ జీవీ రమణ, దూరవిద్య డైరెక్టర్ ప్రొఫెసర్ మునినారాయణప్ప, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ కె.శ్రీరాములు నాయక్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ బి.ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

స్నాతకోత్సవానికి వేళాయె

- నేడు సత్యసాయి డీమ్డ్ యూనివర్సిటీ 42వ స్నాతకోత్సవం
- సాయి హీరా ఇంటర్నేషన్ కన్వెన్షన్ సెంటర్ వేదికగా వేడుకలు
- ముఖ్య అతిథిగా పాల్గొననున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- హాజరుకానున్న రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్
- 14 మందికి డాక్టరేట్లు, 21 మందికి బంగారు పతకాలు



విద్య మానవుల్లోని అజ్ఞానాంధకారాన్ని పారదోలి విజ్ఞానం వైపు అడుగులు వేయిస్తూ వివేకవంతునిగా తీర్చిదిద్దుతుంది. వివేకవంతుడు విలువలతో కూడిన సమసమాజ స్థాపనతో లోకకల్యాణానికి పాటుపడగలడు.
–సత్యసాయి బాబా

ప్రశాంతి నిలయం: స్నాతకోత్సవ సంబరానికి సత్యసాయి డీమ్డ్ యూనివర్సిటీ ముస్తాబైంది. బుధవారం ప్రశాంతి నిలయంలోని సాయి హీరా ఇంటర్నేషన్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగే 42వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరుకానున్నారు. ఇందుకోసం సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేసింది. స్నాతకోత్సవంలో రాష్ట్రపతి చేతుల మీదుగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన 14 మంది పరిశోధనా విద్యార్థులకు డాక్టరేట్లు, 21 మందికి గోల్డ్ మెడల్లు, 560 మంది విద్యార్థులకు డిగ్రీలను ప్రదానం చేయనున్నారు. ఈ సందర్భంగా ద్రౌపది ముర్ము విద్యార్థులనుద్దేశించి ప్రసంగించనున్నారు.

విలువల నిలయం

సత్యసాయిబాబా తాను బోధించిన మానవతా విలువలు, ఆధ్యాత్మికత కలగలిపి ఆధునిక విజ్ఞానాన్ని అందించేందుకు సత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లర్నింగ్ పేరుతో 1981లో చక్కటి విద్యా వ్యవస్థను నెలకొల్పారు. అనంతర కాలంలో సత్యసాయి డీమ్డ్ యూనివర్సిటీగా రూపాంతరం చెందింది. సత్యసాయి భారతీయ విద్యావిధానంలో అనాదిగా అమలవుతున్న గురుకుల విద్యా విధానానికి మెరుగులుదిద్దుతూ, నేటి సమాజ అవసరాల మేరకు మార్పులు చేసి నూతన గురుకుల విధానాన్ని అమలయ్యేలా విద్యా వ్యవస్థలను రూపొందించారు. మానవతా విలువలు, ఆధ్యాత్మికత, శాస్త్ర సాంకేతిక అంశాలతో కూడిన సమ్మిళిత విద్యను బోధిస్తూ అత్యద్భుతమైన ఫలితాలతో ప్రపంచంలోనే మేటి విద్యాసంస్థల సరసన నిలిపారు. విద్య వ్యాపారమైన నేటి రోజుల్లోనూ సత్యసాయి విద్యాసంస్థల్లో కేజీ నుంచి పీజీ వరకు నయాపైసా వసూలు చేయకుండా ప్రమాణాలతో కూడిన ఆదర్శ విద్యను అందిస్తున్నారు. అందువల్లే సత్యసాయి విద్యాసంస్థలు విలువల నిలయాలుగా వేనోళ్ల కీర్తింపబడుతున్నాయి. సత్యసాయి 98వ జయంత్యుత్సవాల్లో భాగంగా బుధవారం సత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లర్నింగ్(సత్యసాయి డీమ్డ్ యూనివర్సిటీ) 42వ స్నాతకోత్సవం ప్రశాంతి నిలయంలోని సాయి హీరా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ వేదికగా అంగరంగవైభవంగా నిర్వహించనున్నారు.

పటిష్టమైన పాలనా వ్యవస్థ

సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ అనుబంధంగా సత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లర్నింగ్ కొనసాగుతోంది. పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్‌గా ఫౌండర్ చాన్సలర్ హోదాలో సత్యసాయి కొనసాగుతుండగా, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ రాజు, ట్రస్ట్ సభ్యుడు ఎస్.ఎస్ నాగానంద, యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్ మాజీ వైస్ ఛాన్సలర్ త్యాగరాజన్, చెన్నైకి చెందిన మధుమేహ వ్యాధి నిపుణుడు డాక్టర్.వి మోహన్, సత్యసాయి విద్యాసంస్థల మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కేబిర్ వర్మ సభ్యులుగా ఉన్నారు. వీరితోపాటు మరో 13 మందితో కూడిన బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్, ఆరుగురు సభ్యులతో కూడిన అకడమిక్ కౌన్సిల్ సత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లర్నింగ్ పరిపాలన, అకడమిక్ వ్యవహారాలు చూస్తుంది.

రెండు రాష్ట్రాలు ...నాలుగు క్యాంపస్‌లు

పుట్టపర్తిలోని యూనివర్సిటీ పరిపాలనా భవనం నుంచి పాలన కొనసాగుతున్నా, కోర్సులు మాత్రం ఏపీ, కర్ణాటక రాష్ట్రంలో నెలకొల్పిన నాలుగు క్యాంపస్‌ల ద్వారా నిర్వహిస్తున్నారు. కర్ణాటక రాష్ట్రంలోని ముద్దెనహళ్లి, బృందావన్ క్యాంపస్‌లు, ఆంధ్రప్రదేశ్‌లో పుట్టపర్తి ప్రశాంతి నిలయం క్యాంపస్‌తో పాటు, అనంతపురంలోని మహిళా క్యాంపస్‌ల ద్వారా విద్యాసంస్థలు కొనసాగుతున్నాయి. చక్కటి క్రీడా మైదానాలు, లేబొరేటరీలు, మల్టీమీడియా సెంటర్లు, క్రీడా సౌకర్యాలతో విద్యార్థులకు సౌకర్యవంతంగా క్యాంపస్‌లను తీర్చిదిద్దారు.

అనంతపురం క్యాంపస్

మహిళా విద్యను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో సత్యసాయి 1968లోనే అనంతపురంలో 115 ఎకరాల విస్తీర్ణంలో మహిళా క్యాంపస్‌ను నెలకొల్పారు. క్యాంపస్‌లో మహిళలకు మాత్రమే ప్రవేశాలు కల్పించారు. ఈ క్యాంపస్ ద్వారా మహిళలకు అండర్ గ్రాడ్యుయేషన్‌లో బీఏ, బీఎస్సీ, బీకాం, పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో ఎంఏ, ఎంఎస్సీ, ప్రొఫెషనల్స్ బీఈడీ, ఎంబీఏ, పరిశోధనలో పీహెచ్‌డీ కోర్సులు నిర్వహిస్తున్నారు.



పుట్టపర్తిలోని సత్యసాయి డీమ్డ్ యూనివర్సిటీ పరిపాలన భవనం

ప్రశాంతి నిలయం క్యాంపస్

పుట్టపర్తిలో 57 ఎకరాల విస్తీర్ణంలో 1979లో ఈ క్యాంపస్ నెలకొల్పారు. క్యాంపస్ ద్వారా అండర్ గ్రాడ్యుయేషన్‌లో బీఏ, బీఎస్సీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో ఎంఏ, ఎంఎస్సీ, ప్రొఫెషనల్స్ ఎంబీఏ, ఎంటెక్, పరిశోధనా రంగంలో పీహెచ్‌డీ కోర్సులను నిర్వహిస్తున్నారు.

ముద్దెనహళ్లి క్యాంపస్

ఈ క్యాంపస్ కర్ణాటక రాష్ట్రంలోని చిక్‌బళ్లాపూర్‌కు సమీపంలోని ముద్దెనహళ్లి వద్ద 2012లో ఏర్పాటు చేశారు. క్యాంపస్‌లో అండర్ గ్రాడ్యుయేషన్‌లో బీబీఏ, బీఎస్సీ కోర్సులు, పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో ఎంఎస్సీ కోర్సు అందుబాటులో ఉంది.

బృందావన్ క్యాంపస్

బృందావన్ క్యాంపస్ బెంగళూరు సమీపంలోని వైట్‌ఫీల్డ్ వద్ద 1969లో 35 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేశారు. ఈ క్యాంపస్ ద్వారా అండర్ గ్రాడ్యుయేషన్‌లో బీఎస్సీ, బీకాం కోర్సులు నిర్వహిస్తున్నారు. అలాగే పీహెచ్‌డీ అమలు చేస్తున్నారు.



29వ స్నాతకోత్సవంలో పాల్గొన్న అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్, గవర్నర్ నరసింహన్‌తో సత్యసాయి (ఫైల్)



1971 జూలైలో అనంతపురం క్యాంపస్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల శంకుస్థాపన సభలో ప్రసంగిస్తున్న సత్యసాయి

సత్యసాయి విద్యాసంస్థల్లో కీలక ఘట్టాలు ఇలా..

- 1968లో సత్యసాయి అనంతపురంలో శ్రీసత్యసాయి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలను మహిళల కోసం ఏర్పాటు చేశారు. 1969లో బెంగళూరు వైట్‌ఫీల్డ్ సమీపంలో శ్రీసత్యసాయి ఆర్ట్స్ అండ్ సైన్స్, కామర్స్ కళాశాలను ఏర్పాటు. 1978లో బృందావన్ క్యాంపస్‌లో శ్రీసత్యసాయి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల నూతన భవనం ప్రారంభం. 1978లో పుట్టపర్తిలోని సత్యసాయి డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వ అనుమతి.
- 1981 అక్టోబర్ 31న సత్యసాయి విద్యాసంస్థలన్నింటినీ కలిపి సత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లర్నింగ్ ఏర్పాటు. 1981 నవంబర్ 10న సత్యసాయి డీమ్డ్ టూ బీ యూనివర్సిటీగా డిక్లేర్. 1982 నవంబర్ 22న సత్యసాయి డీమ్డ్ టూ బీ యూనివర్సిటీ ప్రారంభం. 1984 జూన్1న పీహెచ్‌డీ కోర్సులు ప్రారంభం. కేజీ నుంచి పీజీ వరకు ఉచితంగా విద్య అందిస్తామని 1986 జూలైలో సత్యసాయి ప్రకటన. 2018 నవంబర్ 22న రూ.10 కోట్ల వ్యయంతో వర్సిటీ సెంట్రల్ రీసెర్చ్ సెంటర్ ప్రారంభం.

జనవాక్కు

కంటి చూపు మెరుగుపడింది



కంటి చూపు సరిగాలేక ప్రైవేట్ ఆస్పత్రికి వెళితే.. ఆపరేషన్ చేయాలి డబ్బు ఖర్చు అవుతుందన్నారు. అదే సమయంలో మా ఇంటి సమీపంలోనే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తుంటే వెళ్లా. డాక్టర్లు కంటి పరీక్ష చేయడమే కాక ఉచితంగా ఆపరేషన్ కూడా చేసి, అద్దాలు ఇచ్చారు. ఒక్కపైసా ఖర్చు కాలేదు. ఇప్పుడు నా చూపు మెరుగుపడింది. సీఎం వైఎస్ జగన్‌కు రుణపడి ఉంటాం.
– లక్ష్మీనరసమ్మ, పోచంపల్లి రోడ్డు, హిందూపురం.

చీకట్లు తొలిగాయి



మాకు సొంతిల్లు లేదు. 30 ఏళ్లుగా అద్దె ఇంట్లోనే ఉంటున్నాం. వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత వలంటీర్ ఇంటి వద్దకే వచ్చి వివరాలు తీసుకెళ్లి ఇంటి పట్టా తెచ్చిచాడు. ఇల్లు కూడా మంజూరైంది. జగనన్న అమలు చేస్తున్న పథకాలు పేదల ఇళ్లలోని చీకట్లు తొలగిస్తున్నాయి. ఇది ఎంతో సంతోకరమైన విషయం.
– గాజుల నాగమణి, రొద్దం

చాలా సంతోషంగా ఉంది



ఈ జీవితంలో సొంతిల్లు కట్టుకోలేమని అనుకుంటున్న సమయంలో సీఎం వైఎస్ జగన్ మాకు ఇంటి పట్టాతో పాటు ఇల్లు కూడా మంజూరు చేసి ఆదుకున్నారు. ఇప్పుడు కొత్త ఇల్లు నిర్మాణం చూస్తుంటే చాలా సంతోషంగా ఉంది. ఇలాంటి ముఖ్యమంత్రి కలకాలం ఉండాలని కోరుకుంటున్నా.
– బోయ నరసమ్మ, తురకలాపట్నం, రొద్దం మండలం

ఉచితంగా సర్టిఫికెట్ ఇచ్చారు



గతంలో ధ్రువీకరణ పత్రాల కోసం మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు తీసుకున్న తర్వాత సంక్షేమ పథకాలు ఇంటి వద్దనే అందుతున్నాయి. నాకు అవసరమైన 11 రకాల ధ్రువీకరణ పత్రాలను మా ఇంటి వద్దనే ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో అందుకున్నా. పైసా కూడా ఖర్చు కాకుండా ఇంటి వద్దనే సర్టిఫికెట్లు అందజేయడం ఎంతో సంతోషకరమైన విషయం. జగనన్నకు రుణపడి ఉంటాం.
– లక్ష్మీదేవమ్మ, సంకంపాళ్యం, మడకశిర మండలం

రాష్ట్రపతి పర్యటనకు పటిష్ట భద్రత



సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ మాధవరెడ్డి

- సిబ్బందికి ఎస్పీ మాధవరెడ్డి దిశానిర్దేశం
- కాన్వాయ్ రిహార్సల్స్ పరిశీలించిన డీఐజీ రవిప్రకాశ్

పుట్టపర్తి టౌన్: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, గవర్నర్ అబ్దుల్ నజీర్ పర్యటన సందర్భంగా బుధవారం పుట్టపర్తిలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. మంగళవారం సాయంత్రానికే పోలీసులు ప్రశాంతి నిలయంతో పాటు పుట్టపర్తి పట్టణాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. భద్రతా పరంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఎస్పీ మాధవరెడ్డి సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన పోలీస్ కార్యాలయ ఆవరణంలో రాష్ట్రపతి బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీస్ అధికారులకు, సిబ్బందితో సమావేశమయ్యారు. సెక్టార్ ఇన్‌చార్జ్ అధికారులు, సిబ్బందికి భద్రతపై సూచనలు, సలహాలు ఇచ్చారు. బుధవారం రాష్ట్రపతి ముర్ము వాయుసేన విమానంలో పుట్టపర్తి విమానాశ్రయం చేరుకుంటారని, రాష్ట్రపతికి గవర్నర్ అబ్దుల్ నజీర్ దంపతులు, రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి ఉష శ్రీచరణ్ స్వాగతం పలుకుతారని తెలిపారు. అనంతరం రాష్ట్రపతి రోడ్డు మార్గంలో ప్రశాంతి నిలయంలో చేరుకుంటారన్నారు. రాష్ట్రపతి వెళ్లే మార్గంలో ఇరువైపులా బారికేడ్లు ఏర్పాటు చేసి బందోబస్తును నిర్వహించాలని ఎస్పీ సూచించారు. రాష్ట్రపతి శ్రీనివాస గెస్ట్ హౌస్, సాయిహీరా కన్వెన్షన్ హాలులో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారని, ఆయా చోట్ల ఎలాంటి భద్రతా లోపాలులేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే గురువారం జరిగే సత్యసాయి బాబా జయంత్యుత్సవాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బందోబస్తు ఏర్పాటు తదితర వాటిపై సూచనలిచ్చారు.



సమావేశానికి హాజరైన పోలీస్ సిబ్బంది

కాన్వాయ్ రిహార్సల్స్ పరిశీలన

రాష్ట్రపతి ద్రౌపది ముర్మ పర్యటన నేపథ్యంలో పోలీసు అధికారులు మంగళవారం కాన్వాయ్ రిహార్సల్స్ నిర్వహించారు. డీఐజీ రవిప్రకాశ్, శ్రీసత్యసాయి, అనంతపురం, వైఎస్సార్ జిల్లాల ఎస్పీలు మాధవరెడ్డి, అన్బురాజన్, సిద్ధార్థ కౌశల్ తదితరులు విమానాశ్రయం నుంచి సాయి కుల్వంత్ హాలు, హీరా కన్వెన్షన్‌హాలు వరకు కాన్వాయ్ రిహార్సల్స్‌ను పరిశీలించారు.

భారీ బందోబస్తు

రాష్ట్రపతి పర్యటన సందర్భంగా ఐదుగురు ఐపీఎస్‌లు, 15 మంది అడిషనల్ ఎస్పీలు, 40 మంది డీఎస్పీలు, 70 మంది సీఐలు, 170 మంది ఎస్‌ఐలతోపాటు నేషనల్ సెక్యూరిటీ సిబ్బంది, గ్రేహౌండ్స్, స్పెషల్ పార్టీ బలగాలు, ఏఆర్ సిబ్బంది, పలురు హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు విధులు నిర్వర్తించనున్నారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు, భద్రతా సిబ్బంది పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి కృషి

- ప్రపంచ మత్స్యకార దినోత్సవంలో కలెక్టర్ అరుణ్‌బాబు
- 16 మంది మత్స్యకారులకు ద్విచక్ర వాహనాల పంపిణీ



మత్స్యకారులకు ద్విచక్ర వాహనాలు అందజేస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు

పుట్టపర్తి అర్బన్: చేపల వేటపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న మత్స్యకార కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని కలెక్టర్ అరుణ్‌బాబు తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ అరుణ్‌బాబు, జిల్లా అగ్రి అడ్వయిజరీ బోర్డు చైర్మన్ అవుటాల రమణారెడ్డి, జిలా మత్స్యకార శాఖ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మత్స్యకారుల సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారన్నారు. వైఎస్సార్ మత్స్యకార భరోసా, మత్స్యకారుడు వేటకు వెళ్లి ప్రమాదవశాత్తూ మృతి చెందితే బాధిత కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం తదితర ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారన్నారు. అలాగే చేపల అమ్మకాలు పెంచేందుకు జిల్లాలో 35 క్యాంటిన్ యూనిట్లను ప్రారంభించారన్నారు. వీటి ద్వారా నాణ్యమైన చేపల వంటకాలు రుచి చూడవచ్చన్నారు. అర్హులైన మత్స్యకారులందరూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతకుముందు తాడేపల్లిలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రపంచ మత్స్యకార దినోత్సవ వేడుకలను ప్రారంభించగా, జిల్లా అధికారులు వర్చువల్‌గా పాల్గొన్నారు.



వాహనాల వద్ద మత్స్యకార కార్మికులు

16 ద్విచక్ర వాహనాలు అందజేత

మత్స్యశాఖ సహకార సంఘాల్లో సభ్యులుగా ఉంటూ చేపల వేటతో జీవనం సాగించే మత్స్యకార కార్మికులకు కలెక్టర్ అరుణ్‌బాబు 16 ద్విచక్ర వాహనాలను అందజేశారు. ఒక్కో వాహనం విలువ రూ.75 వేలు ఉంటుందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా దేశీయ చేపల వినియోగాన్ని పెంచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఈక్రమంలోనే జిల్లాలో వివిధ ప్రాంతాల్లో 'ఫిష్ ఆంధ్రా' చేపల విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. చేప పిల్లల పెంపకం కోసం పేరూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో 7.63 లక్షల చేపల పిల్లలను వదిలినట్లు చెప్పారు. పెనుకొండ సమీపంలోని కియా వద్ద 40 శాతం సబ్సిడీతో ఫిష్ డైలీ రెస్టారెంట్‌ను ప్రారంభించినట్లు ఆయన వెల్లడించారు. జిల్లాలోని 47 మత్స్యకార సహకార సొసైటీల అభివృద్ధికి అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో అర్హులైన 469 మంది మత్స్యకారులకు వైఎస్సార్ పెన్షన్ కింద రూ.2,750 చొప్పున పింఛన్ అందజేస్తున్నామన్నారు. అలాగే ప్రస్తుతం 17 ద్విచక్ర వాహనాలు, రూ.30 వేలు విలువ చేసే ఐస్ బాక్సులను 40 శాతం సబ్సిడీతో అందజేసినట్లు వెల్లడించారు.

మత్స్యకారుల ఆదుకున్న ఏకైక సర్కార్

అగ్రి బోర్డు చైర్మన్ అవుటాల రమణారెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు మత్స్యకారుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయన్నారు. కానీ వైఎస్ జగన్ సర్కార్ ఎస్సీ, ఎస్టీ బీసీలతో సమానంగా మత్స్యకారులకు అన్ని సంక్షేమ పథకాలు వర్తింపజేస్తున్నారన్నారు. అలాగే నామినేటెడ్ పదవుల్లోనూ వారికి అవకాశం ఇచ్చారన్నారు. ఆక్వా రైతులకు యూనిట్ కేవలం రూ.1.50కే అందజేస్తున్నారన్నారు. ఫిషింగ్ హార్బర్లు, మర పడవలు, ల్యాండింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి మత్స్యకారులను ఆదుకుంటున్నారన్నారు. మత్స్యకారుల సంక్షేమానికి ఇంతలా పాడుతున్న ప్రభుత్వానికి అందరూ మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు.

జగన్‌తోనే మత్స్యకారుల సంక్షేమం



నేను చిన్నప్పటి నుంచీ చేపలు పట్టి జీవనం సాగిస్తున్నా. గతంలో ఎవరూ మా సంక్షేమం గురించి ఆలోచించ లేదు. కానీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాకు ద్విచక్ర వాహనాలు, ఐస్ బాక్సులు, వలలు అందజేస్తున్నారు. చేపలతో వండిన ఆహార పదార్థాల గురించి అందరికీ అవగాహన కల్పిస్తూ మాకు ఎంతో మేలు చేస్తున్నారు. మాకోసం ఇంతలా ఆలోచించిన ముఖ్యమంత్రిని గతంలో ఎప్పుడూ చూడలేదు.
– నాగేంద్ర, మత్స్యకారుడు, కొత్తచెరువు

చేపల వేటే జీవనాధారం



మేము చెరువుల్లో చేపలు పట్టి గ్రామాల్లో విక్రయిస్తాం. తద్వారా వచ్చిన డబ్బుతోనే జీవనం సాగిస్తున్నాం. ప్రభుత్వం మంజూరు చేసిన వాహనం వల్ల మరిన్ని గ్రామాలకు తిరిగి చేపలను విక్రయించుకునే అవకాశం కలిగింది. ఒక్కో వ్యక్తికి రూ.75 వేల విలువైన వాహనం అందజేయడం సంతోషంగా ఉంది. సీఎం వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు.
– ఫక్రుద్దీన్, ముత్యాలచెరువు, కదిరి

'ఫిష్ ఆంధ్రా' అద్భుతం



చేపల వంటకాలను అందరికీ అందుబాటులో ఉండే విధంగా జిల్లాలో ఫిష్ ఆంధ్రా యూనిట్లు ఏర్పాటు చేయడం నిజంగా అద్భుతం. పెనుకొండ వద్ద ఏర్పాటు చేసిన ఫిష్ ఆంధ్రా దుకాణం నిత్యం రద్దీగా ఉంటోంది. అన్నిచోట్లా ఏర్పాటైతే చేపల పెంపకంపై ఆధారపడిన మా జీవనానికి ఇబ్బంది ఉండదు.
– నాగరాజు, పెనుకొండ

డీఈఓ పనితీరుపై ఆర్జేడీ ఏడీ బృందం విచారణ

పుట్టపర్తి: జిల్లా విద్యాశాఖాధికారి మీనాక్షి అక్రమాలకు పాల్పడినట్లుగా వెల్లువెత్తిన ఆరోపణలపై ఆర్జేడీ వెంకటకృష్ణారెడ్డి ఆదేశాలతో ఏడీ అరుణ్ కుమార్, సూపరింటెండెంట్ బాబూనాయక్ మంగళవారం విచారణ చేపట్టారు. అక్రమాలపై ఫిర్యాదు చేసిన ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల యాజమాన్యాలు ఈ సందర్భంగా మాట మార్చేసాయి. విచారణ బృందం ఎదుట డీఈఓ ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని ఉమ్మడి జిల్లా ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల అసోసియేషన్ సభ్యులు స్పష్టం చేశారు. కాగా, అసోసియేషన్ సభ్యులను విచారణ చేసే సమయంలో డీఈఓ అక్కడే ఉండడం గమనార్హం. విచారణకు సంఘం నేతలు పుల్లారెడ్డి, కార్యదర్శి చంద్ర, రామిరెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు హాజరయ్యారు.

టీటీడీ ఆధ్వర్యంలో కైశిక ద్వాదశి వేడుకలు

అనంతపురం కల్చరల్: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తిరుమల తిరుపతి దేవస్థానాలు, హిందూ ధర్మప్రచార పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళ కైశిక ద్వాదశి వేడుకలు నిర్వహించనున్నారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం అనంతపురంలోని టీటీడీ కల్యాణ మంటపంలో ఫ్లెక్సీలు, బ్రోచర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీటీడీ ప్రోగ్రాం అసిస్టెంట్ బాబు, పండిట్ వేణు మాట్లాడుతూ... ఈ నెల 27న రాప్తాడులోని ఎస్సీ కాలనీలో ఉన్న నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో కార్తీక దీపోత్సవం, తలుపుల మండలం తూపల్లిలోని గంగమ్మ దేవాలయంల, రాప్తాడు ఎస్సీ కాలనీలోని మారెమ్మ ఆలయంలో, శింగనమల మండలం రాచేపల్లిలోని లక్ష్మీ నరసింహస్వామి ఆలయాల్లో కైశిక ద్వాదశి వేడుకలు ఉంటాయన్నారు. అనంతపురంలోని మొదటిరోడ్డు కాశీవిశ్వేశ్వరాలయం వేదికగా ఈ నెల 27వ తేదీ వరకూ ఆధ్యాత్మిక ప్రవచనాలు సాగుతాయన్నారు. కార్యక్రమంలో సమరసత సంస్థ ప్రతినిధి నాగేశ్వరరెడ్డి, పండిట్ వరప్రసాద్, సుధామణి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్, ధర్మవరం శ్రీ సత్యసాయి జిల్లా

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేయబడిన నోటీసు

దిగువ తెలిపిన వ్యక్తి రుణగ్రహీత, తనఖాపెట్టిన ఆస్తుల వివరాలు పలుమార్లు రిమైండర్లు పంపినప్పటికీ రుణగ్రహీత బకాయి పడిన మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, ఈ బకాయిలు RBI మార్గదర్శకాల ప్రకారం NPA 13-11-2023 గా వర్గీకరించబడినవి. దిగువ తెలిపిన రుణ ఖాతాలోని రుణగ్రహీతకు SARFAESI చట్టంలోని సెక్షన్ 13(2) డిమాండ్ నోటీసు తేది : 15-11-2023 బ్యాంకుకు బకాయిలు చెల్లించమని కోరుతూ రిజిస్టర్ పోస్టు ద్వారా మీకు పంపబడినవి, బ్యాంక్ నోటీసును స్వీకరించకుండానే అది తిరిగి వచ్చినందున ఈ ప్రకటన జారీ చేయబడినది. ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 60 రోజులలోగా మొత్తం బకాయిలు చెల్లించాలి. లేని పక్షమున బ్యాంకు వారు వారి అధికారాన్ని ఉపయోగించి తదుపరి నోటీసు అయిన 13(4) పంపించగలరు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మెయిన్ బ్రాంచ్, ధర్మవరం, శ్రీ సత్యసాయి జిల్లా.

రుణగ్రహీత పేరు & చిరునామా: శ్రీమతి యస్. భారతి, భర్త యస్. శ్రీనివాసులు, డి.నెం.9-103, 1వ అంతస్తు, భారతి నివాస్, వరలక్ష్మి థియేటర్ రోడ్డు, ధర్మవరం, శ్రీ సత్యసాయి జిల్లా. **ఖాతా నెంబర్లు:** 1) 40588322690 (T/L), 2) 40847257467 (CC/L) **రుణ బకాయి మొత్తం (రూ)** 1) 15-11-2023 నాటికి రూ. 13,15,788/- (పదమూడు లక్షల పదిహేను వేల ఏడువందల ఎనభై ఎనిమిది రూపాయలు మాత్రమే) 2) 15-11-2023 నాటికి రూ. 3,06,488/- (మూడు లక్షల ఆరు వేల నాలుగు వందల ఎనభై ఎనిమిది రూపాయలు మాత్రమే), అనుసంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాతో కలిపి పైన తెలిపిన మొత్తాన్ని కాంట్రాక్చువల్ రేటు వంతున 16-11-2023 నుండి వర్తింపుతో మీరు చెల్లించవలసి వుంది.

ఇన్‌వాయిస్ ప్రకారం చరాస్తి పూర్తి వివరణ

క్ర. సం.	వస్తువుల వివరణ	పరిమాణం	క్ర. సం.	వస్తువుల వివరణ	పరిమాణం
1.	మగ్గాలు (షటిల్)	10	8.	దొన్నె కొయ్యలు	20
2.	దంతు అచ్చులు	10	9.	240 జాక్వార్డ్	13
3.	రోలు గుండు	10	10.	వైను రటాలు	10
4.	చెట్టాలు	5	11.	లాతుకొమ్మలు	21
5.	రోలు సెట్లు (Warp Beam)	10	12.	బెండుకొమ్మలు	21
6.	దొన్నెలు (Cloth Beam)	50	13.	నైలాన్ దారాలు	80
7.	బాబిన్ స్టాండ్	10			

క్ర. సం.	వస్తువుల వివరణ	పరిమాణం	క్ర. సం.	వస్తువుల వివరణ	పరిమాణం
1.	మగ్గాలు (షటిల్)	20	8.	రాటలు	20
2.	అబ్బపన్నె	20	9.	బాబిన్ స్టాండ్	20
3.	దొనకొయ్యలు	80	10.	లాతుకొమ్మలు	36
4.	రోలు గుండ్లు	20	11.	బెండుకొమ్మలు	36
5.	దొన్నెలు	80	12.	చెతకట్టెలు	20
6.	240 నింపిన జాలరి	20	13.	240 జాక్వార్డ్	32
7.	రోలుసెట్స్	20	14.	టర్నింగ్ కొమ్మలు	20

ప్రదేశం : ధర్మవరం
తేది : 15-11-2023

సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మెయిన్ బ్రాంచ్, ధర్మవరం శ్రీ సత్యసాయి జిల్లా

అలరించిన సంగీత కచేరి



సంగీత కచేరి నిర్వహిస్తున్న శివ శ్రీ స్కంద ప్రసాద్ బృందం



విద్యార్థికి బంగారు పతకాన్ని ప్రదానం చేస్తున్న సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు

ప్రశాంతి నిలయం: సత్యసాయి 98వ జయంతి వేడుకలను పురస్కరించుకుని మంగళవారం సాయంత్రం సాయికుల్వంత్ సభా మందిరంలో ప్రముఖ సంగీత విద్వాంసురాలు శివ శ్రీ స్కంద ప్రసాద్ బృందం సంగీత కచేరి నిర్వహించింది. సత్యసాయిని కీర్తిస్తూ సుమారు గంట పాటు శివశ్రీస్కంద ప్రసాద్ ఆలపించిన గీతాలు భక్తులను మంత్ర ముగ్దులను చేసింది. అనంతరం బృందం సభ్యులు సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు.

ప్రశాంతి నిలయం: ఇటీవల సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్, విద్యాసంస్థల ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బంగారు మెడల్స్‌ను అందజేశారు. మంగళవారం ప్రశాంతి నిలయంలోని సాయికుల్వంత్ సభా మందిరంలోసత్యసాయి మహాసమాధి చెంత విద్యార్థులకు సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జె.రత్నాకర్ రాజు, సభ్యులు చక్రవర్తి, ఆల్ ఇండియా సత్యసాయి సేవాదల్ అధ్యక్షుడు నిమిష్ పాండ్యలు విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ అందజేశారు. పిదప సత్యసాయి పుట్టపర్తిలో సత్యసాయి ఓల్డ్ మ్యూజియం సమీపంలో సత్యసాయి నాటిన వట వృక్ష బీజం నుండీ మొలకెత్తిన మొక్కలను వివిద రాష్ట్రాలకు చెందిన సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షులకు పంపిణీ చేశారు.

ప్రభుత్వమే రాగి పంటను కొనుగోలు చేస్తుంది

- క్వింటాకు రూ.3,846 మద్దతు ధర
- జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ అశ్వత్థ నారాయణనాయక్



రాగుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

పరిగి: రైతులు సాగు చేసిన రాగి పంటను క్వింటా రూ.3,846 మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందని జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ అశ్వత్థ నారాయణనాయక్ తెలిపారు. పరిగి మండలం హొన్నంపల్లిలోని ఆర్‌బీకేలో రాగి కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించి, మాట్లాడారు. ప్రభుత్వం ఇప్పటికే చౌకధాన్యపు డిపోల ద్వారా రేషన్ లబ్ధిదారులకు రాగులను పంపిణీ చేస్తోందన్నారు. ఈ క్రమంలో రాగి దిగుబడిని రైతుల నుంచి నేరుగా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. రాగి పంటను విక్రయించాలనుకునే రైతులు ఈ-క్రాప్ నమోదు తప్పనిసరిగా చేయించుకుని ఉండాలన్నారు. మద్దతు ధర చెల్లించడంతో పాటు దిగుబడి రవాణా, హమాలీ ఖర్చులతో పాటు సంచులనూ ప్రభుత్వమే సమకూరుస్తోందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి మండల అధ్యక్షుడు గోవిందరెడ్డి, సివిల్ సప్లయీస్ డిప్యూటీ తహసీల్దారు పోతన్న, సీఈఓ గురుమూర్తి, ఆర్‌ఐ సిద్దేశ్వర్, ఏఈఓ లలిత, ఆర్‌బీకే అసిస్టెంట్ హరీష్, పలువురు రైతులు పాల్గొన్నారు.

'పురం'లో వరుస చోరీలు

హిందూపురం అర్బన్: స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని వేర్వేరు ప్రాంతాల్లో సోమవార అర్ధరాత్రి తర్వాత వరుస చోరీలు చోటు చేసుకున్నాయి. పోలీసులు తెలిపిన మేరకు... బెంగళూరు మార్గంలో ఉన్న మంజునాథరెడ్డి నిర్వహిస్తున్న ఫుడ్ మార్ట్ షట్టర్‌ను పైకెత్తి లోపలకు ప్రవేశించిన దుండగులు సీసీ కెమెరాలను ధ్వంసం చేసి, కంప్యూటర్ హార్డ్ డిస్క్‌లతో పాటు బీరువాలోని రూ.7 లక్షల నగదు, మరో బీరువాలోని రూ.30 వేలు విలువ చేసే పాత నోట్లు అపహరించుకెళ్లారు. కొట్నూరు లోని జియావుల్లా ఇంట్లో చొరబడి రూ.2.50 లక్షలు విలువ చేసే బంగార నగలు, మేళాపురంలో రంగా స్టూడియోలో చొరబడి రూ.1.50 లక్షలు విలువ చేసే రెండు కెమెరాలు అపహరించుకెళ్లారు. ఘటనలపై పోలీసులు కేసులు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. కాగా, జియావుల్లా ఇంటిలో దొంగతనం చేసిన అదే ప్రాంతానికి చెందిన బాబా ఫక్రుద్దీన్‌ను పోలీసులు గుర్తించి, బంగారం స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేశారు.

'పది' పరీక్షా కేంద్రాల ఎంపికకు మార్గదర్శకాల జారీ

పుట్టపర్తి: వచ్చే ఏడాది మార్చిలో నిర్వహించే 10వ తరగతి పరీక్షా కేంద్రాల ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. పరీక్షా కేంద్రం ఉన్న ఊరికి సరైన రవాణా, ఫోన్ సౌకర్యంతో పాటు సమీపంలో పోలీస్‌స్టేషన్ ఉండాలని, గతంలో బ్లాక్ లిస్ట్‌లో ఉన్న పాఠశాలలను పరీక్ష కేంద్రంగా ఎంపిక చేయకూడదని మార్గదర్శకాల్లో స్పష్టంగా పేర్కొన్నట్లు డీఈఓ మీనాక్షి తెలిపారు.

ఆన్‌లైన్‌లో ఎన్‌ఎంఎంఎస్ హాల్ టికెట్లు

పుట్టపర్తి: డిసెంబర్ 3న జరిగే నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్) పరీక్ష హాల్ టికెట్లు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచినట్లు డీఈఓ మీనాక్షి తెలిపారు. ఆయా పాఠశాలల హెచ్ఎంలు యూ-డైస్ కోడ్‌ను ఉపయోగించుకుని హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసి విద్యార్థులకు ఇవ్వాలని సూచించారు. పరీక్ష ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగుతుందన్నారు.

కేజీబీవీల్లో గెస్ట్ ఫ్యాకల్టీకి అవకాశం

అనంతపురం ఎడ్యుకేషన్: ఉమ్మడి జిల్లాలోని కేజీబీవీల్లో ఖాళీగా ఉన్న పీజీటీ, సీఆర్టీ పోస్టుల భర్తీలో భాగంగా గతంలో పని చేసిన 30 మందికి వారి సీనియార్టీని అనుసరించి మరోసారి అవకాశం కల్పించారు. ఈ మేరకు ఎస్పీడీ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వులు అందుకున్న వారు వెంటనే ఆయా కేజీబీవీల్లో చేరాలని సమగ్ర శిక్ష ఏపీసీ వరప్రసాదరావు, జీసీడీఓ మహేశ్వరి సూచించారు.

పోలీసులే అన్యాయం చేస్తున్నారు

- పుట్టపర్తి ఏఆర్ ఎస్ఐ శంకర్ ఆవేదన

అనంతపురం క్రైం: పిత్రార్జితంగా తనకు చెందాల్సిన భూమిని ఫోర్జరీ సంతకాలతో సొంత తమ్ముడే కాజేస్తే న్యాయం చేయాల్సిన నార్పల పోలీసులు డబ్బు తీసుకుని అన్యాయం చేస్తున్నారంటూ పుట్టపర్తి ఏఆర్ ఎస్ఐ శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం అనంతపురంలోని డీఎస్పీ కార్యాలయం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. నాయనపల్లిలో తమకు పది ఎకరాల భూమి ఉందన్నారు. తండ్రి మరణానంతరం ఆ భూమిని తల్లి పేరు మీద తమ్ముడు ధనుంజయ (సివిల్ కానిస్టేబుల్) మార్చాడన్నారు. తిరిగి ఆ భూమిని ఆయన భార్య పేరుపై మార్చుకుని, తన వాటా ఇవ్వకుండా బెదిరింపులకు దిగాడన్నారు. ఇదే విషయంగా తనను హతమార్చేందుకు కుట్ర పన్నుతున్నాడని ఆరోపించారు. ఈ విషయంపై నార్పల పోలీసులకు ఫిర్యాదు చేస్తే కనీస చర్యలు తీసుకోలేదని, తన సోదరుడి వద్ద డబ్బులు తీసుకుని కేసును నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో జిల్లా పోలీసు ఉన్నతాధికారులను ఆశ్రయించినట్లు వివరించారు.

శబరిమలకు ప్రత్యేక రైళ్లు

గుంతకల్లు: అయ్యప్పస్వాముల రద్దీ దష్ట్యా .డిసెంబర్, జనవరి నెలల్లో ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను శబరిమలకు నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ సీహెచ్ రాకేష్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 10, 17 తేదీల్లో సికింద్రాబాద్ జంక్షన్ (07131) నుంచి సాయంత్రం 4.00 గంటలకు బయలుదేరి కొల్లంకు మరుసటి రోజు రాత్రి 11.55 గంటలకు చేరుతుందని పేర్కొన్నారు. తిరిగి ఈ రైలు (07132) కొల్లం జంక్షన్ నుంచి 12, 19వ తేదీల్లో అర్ధరాత్రి 2.30 గంటలకు బయలుదేరి సికింద్రాబాద్‌కు మరుసటి రోజు ఉదయం 9.30 గంటలకు చేరుతుందన్నారు. ఈ రైలు కర్నూలు సిటీ, డోన్, గుత్తి, తాడిపత్రి మీదుగా రాకపోకలు సాగిస్తుందన్నారు. ఇక జనవరి ఏడో తేదీ సాయంత్రం 4.50 గంటలకు సికింద్రాబాద్ జంక్షన్ నుంచి రైలు (07133) బయలుదేరి మరుసటి రోజు రాత్రి 11.55 గంటలకు కొల్లం జంక్షన్‌కు చేరుతుందన్నారు. తిరిగి ఈ రైలు (07134) 9వ తేదీ రాత్రి 2.30 గంటలకు కొల్లం జంక్షన్ నుంచి బయలుదేరి సికింద్రాబాద్‌కు రాత్రి 10.00 చేరుతుందని తెలిపారు. ఈ రైలు రాయచూర్, మంత్రాలయం రోడ్డు, ఆదోని గుంతకలు, గుత్తి, తాడిపత్రి మీదుగా రాకపోకలు సాగిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

రైలు నుంచి జారి పడి ప్రయాణికుడి మృతి



మృతుడు దీపక్ కుమార్

చెన్నేకొత్తపల్లి: ప్రమాదవశాత్తు రైలు నుంచి జారి పడి ఓ ప్రయాణికుడు మృతి చెందాడు. హిందూపురం రైల్వే పోలీసులు తెలిపిన మేరకు.. చెన్నేకొత్తపల్లి మండలం బసంపల్లి రైల్వేస్టేషన్ వద్ద మంగళవారం సాయంత్రం మృతదేహాన్ని గుర్తించిన స్థానికుల సమాచారం మేరకు పోలీసులు అక్కడకు చేరుకుని పరిశీలించారు. అక్కడ లభ్యమైన ఆధారాలను బట్టి మృతుడిని బిహార్‌కు చెందిన దీపక్‌కుమార్ (24)గా గుర్తించారు. బతుకు తెరువు కోసం పుట్టపర్తికి వలసవచ్చిన దీపక్‌కుమార్... కూలి పనులతో జీవనం సాగించేవాడు. మంగళవారం తన స్వగ్రామానికి వెళ్లేందుకు పుట్టపర్తి రైల్వే స్టేషన్‌లో ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కాడు. ప్రయాణిస్తుండగా డోరు పక్కన నిలబడిన ఆయన బసంపల్లి రైల్వే స్టేషన్ వద్దకు చేరుకోగానే అదుపుతప్పి కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య రాణి, ఓ కుమారుడు ఉన్నారు. ఘటనపై హిందూపురం రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

నిరుద్యోగులకు ఉపాధి నైపుణ్యాభివృద్ధి శిక్షణ

పరిగి: మండలంలోని సేవామందిరం ట్రస్ట్ ఆధ్వర్యంలో వృత్తి విద్య కోర్సులపై నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు. ఈ మేరకు సేవామందిరం కార్యదర్శి కేటీ సరిత మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. 18 నుంచి 55 ఏళ్ల వయసున్న నిరుద్యోగులు అర్హులు. టైలరింగ్, ఎంబ్రాయిడింగ్, గార్మెంట్స్, జ్యూట్ బ్యాగుల తయారీ, వక్క ప్లేట్ల తయారీ, పేపర్ బ్యాగుల తయారీ, పండ్లు, కూరగాయల ప్రాసెసింగ్, మసాల పౌడర్ల తయారీ, మిల్లెట్ మాల్టుల తయారీ, హెర్బల్ షాంపులు, పౌడర్ల తయారీ, గో ఆధారిత ఉత్పత్తులు, బేకరీ, స్వీట్ల తయారీ, తేనెటీగల పెంపకం, ఎలక్ట్రీషియన్, ప్లంబింగ్‌పై తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు. ఎలాంటి విద్యార్హత లేకున్నవారు సైతం దరఖాస్తు చేసుకోవచ్చు. ఆసక్తి ఉన్నవారు ఈ నెల 30వ తేదీలోపు సేవామందిరం కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలి. పూర్తి వివరాలకు 79891 10294, 93924 92324లో సంప్రదించవచ్చు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకు ముందు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)

కార్పొరేట్ కార్యాలయం : 101-105, 1వ అంతస్తు, బి-వింగ్, శివ ఛాంబర్స్, సెక్టార్ 11, సి.బి.డి. బేలాపూర్, నవీ ముంబాయి. రిజిస్టర్డ్ కార్యాలయం : డి.నెం. 14-ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
బ్రాంచ్ కార్యాలయం : డి.నెం. 19-4-12, జె.పి.ఆర్. కాంప్లెక్స్, గుత్తిరోడ్డు, అనంతపురము-515 001, అనంతపురము జిల్లా, ఆం.ప్ర. సంప్రదించండి : శ్రీ ఎస్. రాజశేఖర్, మొబైల్ : 9866522904.

SARFAESI చట్టం 2002 క్రింద స్థిరాస్తి అమ్మకం కోసం ఇ-వేలం/అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కి నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద ఆస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన సెక్యూర్డ్ క్రెడిటార్‌కి తనఖా పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనం చేసుకోబడినవని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీతకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తి ఇ-వేలం ద్వారా **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన విక్రయించబడును. వెబ్‌సైట్ https://bankeauctions.com ద్వారా బహిరంగ ఇ-వేలం నిర్వహించబోతున్నామని సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

లోన్ నెం. మరియు రుణగ్రహీత పేరు	సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్ ప్రకారం తేది మరియు మొత్తం	ఆస్తి వివరణ
లోన్ నెం. ANTPRO708310004 మిరాయిఫుర్ అబ్దుల్ రఫూఫ్ తండ్రి మిరాయిఫుర్ ఖాజా హుస్సేన్, వయస్సు : సుమారు 65 సం॥లు, నివాసం : ఇం.నెం. 17-82, గౌసియా జ్యువెల్లర్స్, దుర్గమ్మ టెంపుల్ దగ్గర, మెయిన్ బజార్, ధర్మవరం టౌన్, శ్రీ సత్యసాయి జిల్లా.	25-09-2021 మరియు 22-09-2021 నాటికి రూ॥ 91,63,656/-	శ్రీ సత్యసాయి జిల్లా, ధర్మవరం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, ధర్మవరం మున్సిపల్ ఏరియా, ధర్మవరం టౌన్, పల్లవి టాకీస్ రోడ్ (జడే సాబ్ స్ట్రీట్) వద్ద గల బిల్డింగ్, డోర్ నెం. 19-8, అసెస్‌మెంట్ నెం. 10002004319, మరొక డోర్ నెం. 19-10, అసెస్‌మెంట్ నెం.1002004562 గల బిల్డింగ్, మొత్తం సైట్ విస్తీర్ణం 347.74 చ.గ.లు. **సరిహద్దులు : ఉత్తరం :** రోడ్డు; **దక్షిణం :** టీచర్స్ హాజీ ఖాజా హుస్సేన్ ఇల్లు; **పశ్చిమం :** యం.ఎ. మహబూబ్ సాబ్, కె. మజీద హౌస్ మరియు రస్తా; **తూర్పు :** సర్కారు భూమి; మొత్తం సైట్ విస్తీర్ణం 347.74 చ.గ.లు, గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 3129.66 చ.అ.లు. మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా 3129.66 చ.అ.లు, రెండవ అంతస్తు ప్లింత్ ఏరియా 3129.66 చ.అ.లు, మొత్తం RCC తో రూఫ్ వేయబడినది ధర్మవరం రెవెన్యూ గ్రామంలోని సర్వే నెం.677-1లో ఉంది.

రిజర్వుధర : రూ. 82,00,000/-, బయానా : రూ॥ 8,20,000/-, బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం రూ. 1,00,000/-

వేలం తేది మరియు సమయం : 28-12-2023న ఉదయం 11-00 గం॥ల నుండి మ॥ 1-00 గం॥ వరకు (ప్రతిసారి 5 నిమిషాల పరిమితి పొడిగింపుతో) బయానా దాఖలు చేసేందుకు ఆఖరి తేది : 27-12-2023 (సా॥ 5-30 ని॥లకు), తనిఖీ తేది : 26-12-2023 (ఉ॥ 10 గం॥ల నుండి మ॥ 2 గం॥లు)

ఆసక్తి గల పార్టిసిపెంట్స్/బిడ్డర్లు వెబ్‌సైట్ https://bankeauctions.com దర్శించవలసిందిగా కోరబడుతున్నారు. వివరాలు, సహాయం, విధానం మరియు ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణ కోసం కాబోయే బిడ్డర్లు సంప్రదించండి : శ్రీ ప్రభాకరన్, మొబైల్ నెం.7418281709, మెయిల్ ఐడి : tn@c1india.com. నియమ నిబంధనలపై తదుపరి వివరాల కోసం, ఇ-వేలంలో పాల్గొనేందుకు https://bankeauctions.com ను దర్శించండి. చట్టబద్ధ ప్రకటన : సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) - 9(1) ప్రకారం బహిరంగ వేలం తేది - సమయంలోగా బకాయిలను పూర్తిగా చెల్లించనట్లయితే పైన తెలిపిన తేది మరియు సమయాన బహిరంగ ఇ-వేలం అమ్మకం నిర్వహణ గురించి పైన తెలిపిన సదరు రుణగ్రహీతకు 15 రోజుల ప్రకటనగా కూడా నోటీసును పరిగణించవలెను.

తేది : 21-11-2023
ప్రదేశం : అనంతపురము.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున
అధీకృత అధికారి

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన శాఖ, కదిరి, శ్రీ సత్యసాయి జిల్లా

ఇ-వేలం అమ్మకం ప్రకటన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన. సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ ఛార్జ్‌చేసిన దిగువ వివరించిన స్థిరాస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రధాన శాఖ, కదిరి, శ్రీ సత్యసాయి జిల్లా అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనంలోకి తీసుకోబడినవని, అవి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"అక్కడ ఏమున్నదో అదే"** నిబంధనపై విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(ల)కు మరియు గ్యారంటార్(ల)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

క్ర సం	రుణగ్రహీత చిరునామా & గ్యారంటార్ చిరునామా	ఆస్తి వివరణ	బకాయి మొత్తము & తేది	రిజర్వు ధర / బయానా / బిడ్ పెంపుదల మొత్తం	ఇ-వేలం తేది / సమయం
1	శ్రీ యస్. బాబాఫక్రుద్దీన్, తండ్రి యస్. షఫీసాహెబ్, డి.నెం.1-33-2-1ఎ1, వాణీస్ట్రీట్, కదిరి, శ్రీ సత్యసాయి జిల్లా - 515 591.	అనంతపురము జిల్లా, కదిరి మండలం, కదిరి స్థానిక పరిధిలో హిందూపురం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు కదిరి సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా అనంతపురము రెవెన్యూ జిల్లా పరిధిలో ఆస్తి ఉంది. అనంతపురము జిల్లా, కదిరి మండలం, కదిరి లోని వాణి స్ట్రీట్ యస్.నెం.641-1, 642-1 లో గల డోర్ నెం. 1-33-2-1ఎ1 కలిగి ఉన్న ఇల్లు. ఇది శ్రీ యస్. షఫీసాహెబ్ తండ్రి సయ్యద్ సాబ్ పేరున ఉంది. **సరిహద్దులు : తూర్పు :** సందు; **పశ్చిమం :** కృష్ణయ్య బిల్డింగ్, **ఉత్తరం :** ప్రసాద్‌రావు సైట్ : **దక్షిణం :** మెయిన్ రోడ్	ఖాతా నం: 34320558924 20-11-2023 నాటికి రూ.23,44,081/- + వడ్డీ + ఛార్జీలు మొదలైనవి అదనం	రూ. 30,05,000/- ; రూ. 3,00,500/- ; రూ. 25,000/-	13-12-2023 ఉ. 11.00 గం. నుండి మ. 12.00 గం.
2	శ్రీ షఫీసాహెబ్, తండ్రి యస్. సయ్యద్ సాబ్, డి.నెం. 1-33-2-1ఎ1, వాణి స్ట్రీట్, కదిరి. శ్రీ సత్యసాయి జిల్లా - 515 591.				

13-12-2023 తేదీన జరిగే ఇ-వేలం సవివరమైన నియమ నిబంధనలు:

a) వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్" ద్వారా మాత్రమే వేలం/ బిడ్డింగ్ ఉంటుంది. బిడ్డర్లు ఇ-వేలం అమ్మకం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనే ముందు సవివరమైన నిబంధనల కోసం వెబ్‌సైట్ చూడవలసిందిగా సూచించబడుచున్నారు. **b)** ఆస్తిని అధీకృత అధికారి ముందస్తు అనుమతితో **23-11-2023 నుండి 12-12-2023 వరకు సమయం ఉ.10-00 గం. నుండి సా.4-00 గం.** మధ్య తనిఖీ చేసుకోవచ్చును. **c)** ఆస్తి రిజర్వు ధర కంటే ఎక్కువ ధరకు విక్రయించబడును మరియు వేలంలో పాల్గొనే బిడ్డర్లు వేలం ప్రక్రియ కాలంలో వారి ఆఫర్‌ను తదుపరిగా పెంచుకోవచ్చును. **d)** రిజర్వు ధరలో 10% బయానా మొత్తమును Authorised Officer, State Bank of India, Main Branch, Kadiri, Sri Satya Sai District పేరున తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో లేదా State Bank of India, Main Branch, Kadiri, Sri Satya Sai district, **A/c No.37608380750, IFSC Code: SBIN0000849** ఖాతాలో జమ అయ్యేలా RTGS/ NEFT/ Fund Transfer ద్వారా **12-12-2023న అలోగా సమయం సా.4-00 గం.లోగా** డిపాజిట్ చేయాలి. **e)** కాబోరు బిడ్డర్లు చెల్లుబాటుగు డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ మరియు ఇ-మెయిల్ అడ్రస్ కలిగివుండాలి. డిజిటల్ సిగ్నేచర్‌కు సంబంధించిన వివరాల కోసం సంప్రదించండి: సర్వీస్ ప్రొవైడర్ **M/s C1 India Ltd, https://www.bankeauctions.com** మరియు సంప్రదించు వ్యక్తి **ఆంధ్రప్రదేశ్ రీజియన్ కోసం: పేరు: పి. ధరణికృష్ణ, మొబైల్: 9948182222, ఇ-మెయిల్: dharani.p@c1india.com, సపోర్ట్ మరియు బ్యాకప్ ఆఫీస్: సపోర్ట్ టీమ్ సంప్రదించు నంబర్ ల్యాండ్‌లైన్: 0124-4302021/ 22/ 23/ 24, మొబైల్: +91-7291981124/ 1125/ 1126** **f)** బయానా మొత్తమును చెల్లించిన తరువాత, కాబోరు బిడ్డర్లు దిగువ తెలిపిన డాక్యుమెంట్ల కాపీలను/ వివరాలను **State Bank of India, Main Branch, Kadiri, Sri Satya Sai District** కు **12-12-2023న సా.4-00 గం.** లోగా స్వయంగా లేదా ఇ-మెయిల్ ద్వారా దాఖలు చేయాలి. **i)** బయానా మొత్తం నిమిత్తం డిమాండ్ డ్రాఫ్ట్/ పేఆర్డర్. RTGS/ NEFT ద్వారా చెల్లిస్తే UTR నంబరుతో దాని యొక్క అక్నాలెడ్జ్‌మెంట్ రశీదు. **ii)** పాన్‌కార్డు, ఐడి ప్రూఫ్ మరియు చిరునామా రుజువు ఫొటోకాపీలు. అయితే, గెలుపొందిన బిడ్డరు బిడ్ మొత్తంలో 25% మిగిలిన మొత్తాన్ని చెల్లించే సమయంలో బ్యాంకుకు ఈ ఒరిజినల్ డాక్యుమెంట్లను చూపించవలెను. **iii)** బిడ్డర్ల పేరు, సంప్రదించాల్సిన నంబరు, చిరునామా, ఇ-మెయిల్ ఐడి. **iv)** బయానా ఆన్‌లైన్ వాపసు కోసం బిడ్డర్ల అకౌంట్ వివరాలు. **g)** కాబోరు బిడ్డర్లు తమ పేర్లను **M/s C1 India Ltd** పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి మరియు ఉచితంగా యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందాలి. కాబోరు బిడ్డరు సర్వీస్ ప్రొవైడర్ **M/s C1 India Ltd, https://www.bankeauctions.com** మరియు సంప్రదించు వ్యక్తి **ఆంధ్రప్రదేశ్ రీజియన్ కోసం: పేరు: పి. ధరణికృష్ణ, మొబైల్: 9948182222, ఇ-మెయిల్ : dharani.p@c1india.com, సపోర్ట్ మరియు బ్యాకప్ ఆఫీస్: సపోర్ట్ టీమ్ సంప్రదించు నంబర్ ల్యాండ్‌లైన్: 0124-4302021/ 22/ 23/ 24, మొబైల్: +91-7291981124/ 1125/ 1126** వారి నుండి ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణను పొందవచ్చును. **h)** గెలుపొందని బిడ్డరు డిపాజిట్ చేసిన బయానా వారికి తిరిగి ఇవ్వబడును. బయానాకు ఎటువంటి వడ్డీ ఇవ్వబడదు. **i)** పైన తెలిపిన విధంగా రిజర్వు ధరలో వేలం ప్రారంభమవుతుంది. బిడ్డర్లు **రూ.25,000/-** గుణకాలలో తమ ఆఫర్లను పెంచుకోవచ్చును. 'ఆన్‌లైన్' వేలం ముగిసిన మీదట అత్యధిక బిడ్ (రిజర్వు ధరకు ఎక్కువగా) దాఖలు చేసిన బిడ్డరు గెలుపొందిన బిడ్డరుగా ప్రకటించబడతారు. అమ్మకం సెక్యూర్డ్ క్రెడిటార్ నిర్ధారణకు లోబడి గెలుపొందిన బిడ్డరు పేరున ఖరారు చేయబడుతుంది. **j)** కృతార్థుడైన బిడ్డరు అమ్మకం ధరలో 25% (ఇంతకుముందే చెల్లించిన బయానాతో సహా) అతనిని/ ఆమెను కృతార్థుడైన బిడ్డరుగా ప్రకటించిన వెంటనే చెల్లించాలి, మరియు మిగిలిన మొత్తాన్ని సెక్యూర్డ్ క్రెడిటార్ అమ్మకం నిర్ధారించిన తేదీ నుండి 07 రోజులలోగా డిపాజిట్ చేయాలి. ఒకవేళ గెలుపొందిన బిడ్డరు అమ్మకం ధర చెల్లించుటలో విఫలమైతే, అతను డిపాజిట్ చేసిన మొత్తం ఎటువంటి నోటీసు లేకుండా అధీకృత అధికారిచే జప్తు చేసుకోబడుతుంది మరియు ఆస్తి మరోసారి అమ్మకానికి ఉంచబడుతుంది. **k)** రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు ఆపై సేల్ ప్రొసీడ్స్ కోసం గెలుపొందిన బిడ్డరు సేల్ ప్రొసీడ్స్‌లో 1% రేటు వంతున TDS ను తగ్గించుకోవలెను మరియు ఒరిజినల్ TDS రిసిప్ట్ సర్టిఫికెట్‌ను బ్యాంకుకు దాఖలు చేయవలెను. **l)** వర్తించువిధంగా కన్వేయన్స్ కొరకు అన్ని ఛార్జీలు, స్టాంప్ సుంకం/GST, రిజిస్ట్రేషన్ ఛార్జీలు మొదలగు వాటిని కృతార్థుడైన బిడ్డరే భరించాలి. **m)** ఏ కారణం తెలియజేయకుండానే ఇ-వేలంను వాయిదా వేయుటకు / రద్దు చేయుటకు లేదా ఇ-వేలం నియమ నిబంధనలను మార్పు చేయుటకు అధీకృత అధికారి హక్కు కలిగి ఉన్నారు. **n)** ఇంటర్నెట్ యాక్సెస్ లేని బిడ్డర్లు ఇ-వేలంలో పాల్గొనుటకు ఆసక్తి ఉన్న విషయంలో, వారు ఫెసిలిటేటింగ్ సెంటర్‌గా ఉన్నటువంటి సంబంధిత **RBO** ఆఫీస్‌ను లేదా **State Bank of India, Main Branch, Kadiri, Sri Satya Sai District** ను సంప్రదించవచ్చును. వారు అవసరమైన ఏర్పాట్లు చేస్తారు. **o)** తదుపరి వివరాల కోసం సంప్రదించండి: అధీకృత అధికారి, **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రధాన శాఖ, కదిరి, శ్రీ సత్యసాయి జిల్లా (ఫోన్ నం: 9959550014)**, ఇ-మెయిల్ ఐడి: sbi.00849@sbi.co.in లేదా **M/s CITI ASSOCIATES, సంప్రదించు నం.9666681372, 9949751921.** సర్వీస్ ప్రొవైడర్ **M/s C1 India Ltd, https://www.bankeauctions.com** మరియు సంప్రదించు వ్యక్తి **ఆంధ్రప్రదేశ్ రీజియన్ కోసం: పేరు: పి. ధరణికృష్ణ, మొబైల్: 9948182222, ఇ-మెయిల్ : dharani.p@c1india.com, సపోర్ట్ మరియు బ్యాకప్ ఆఫీస్: సపోర్ట్ టీమ్ సంప్రదించు నంబర్ ల్యాండ్‌లైన్: 0124-4302021/ 22/ 23/ 24, మొబైల్: +91-7291981124/ 1125/ 1126**

ప్రత్యేక సూచన / హెచ్చరిక

బిడ్డర్లు తమ స్వంత ప్రయోజనం మేరకు ఆఖరి నిమిషాలు/ సెకెండ్లలో బిడ్డింగ్ చేయుటను నివారించాలి. అటువంటి సందర్భంలో లేదా వెండర్ పక్షాన ఏవైన తప్పిదాలు / పొరపాట్లు / వైఫల్యం (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం మొ॥) వాటికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదా సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించదు. అట్టి సందర్భంలో అట్టి ఇబ్బందికర పరిస్థితులను అధిగమించేందుకు బిడ్డర్లు అవసరమైనట్టి బ్యాక్‌అప్, విద్యుత్ సరఫరా మరియు అవసరమగు ఇతర సమపాయలు వంటి అవసరమైన ఏర్పాట్లు / ప్రత్యామ్నాయాలను ఏర్పాటు చేసుకోవలసిందిగా కోరబడుచున్నారు తద్వారా అట్టి స్థితిని వారు అధిగమించగలుగుతారు మరియు వేలంలో విజయవంతంగా పాల్గొనగలుగుతారు.

ప్రదేశం : కదిరి
తేది : 20-11-2023

సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రధాన శాఖ, కదిరి, శ్రీ సత్యసాయి జిల్లా

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

B.PHARMACY ADMISSIONS
■ ఫస్ట్ కౌన్సిలింగ్‌లో B.Pharmacy లో సీట్స్ రానివారికి 2nd కౌన్సిలింగ్‌లో Government సీట్స్ కోసం సంప్ర : జి. మురళీ, సెల్ : 9030661651, అనంతపురము. [A-2759]

NURSING ADMISSIONS
■ 2nd కౌన్సిలింగ్‌లో B.Sc. (నర్సింగ్) లో సీట్స్ రానివారికి 3rd కౌన్సిలింగ్‌లో Government సీట్స్ కోసం సంప్ర : జి. మురళీ, 9030661651, ATP. [A-2760]

EDUCATION
■ ONE SITTING ALL COURSES: DEGREE, PG, BTECH, MBA, VETERINARY. AGBSC, CONTACT: 89192 13858 [L-798935]

REAL ESTATE

మేఘన రెస్టారెంట్ సేల్
■ రన్నింగ్ లో వున్న రెస్టారెంట్‌ని అమ్మడానికి మేము సిద్ధంగా వున్నాము. కావాలి అనుకున్నావారు మాత్రమే కాల్ చేయండి. 9848596461, 7386019485. Bangalore highway, Raptadu (ATP). [A-1360]

RENT (or) SALE
■ అనంతపురం, సిండికేట్ నగర్, రూట్స్ పబ్లిక్ స్కూల్ సమీపంలో 30 సెంట్లు స్థలం + ఒక షెడ్డు రెంట్‌కి లేదా అమ్మకానికి కలదు. సంప్ర : 9177266885, 9177964469. [A-1371]

PLOT FOR SALE
■ అనంతపురము RTO ఆఫీస్ సమీపంలో 40X60 అప్రూవ్డ్ ప్లాట్ అమ్మకానికి కలదు. నో బ్రోకర్స్. సంప్ర : 9848424202, 9705779991 [A-2758]
■ శ్రీ SVR గ్రీన్ లాండ్స్ రాయలచెరువు హైవే ఆనుకొని గవర్నమెంట్ మోడల్ స్కూల్ దగ్గర (30x40) 2.75 సెంట్ల ప్లాటు కేవలం 2 లక్షలు మాత్రమే. చివరి తేది: Nov 30. రిజిస్ట్రేషన్ ఫ్రీ. 94907 63299 [L-798931]

1BHK FLAT FOR RENT
■ అనంతపురం లోని సంగమేష్ నగర్ బృహస్పతి స్కూల్ ప్రక్కన Apartment లో First floor నందు 1 BHK ఫ్లాట్ రెంట్ కి కలదు.Cont 9618482650,9959803515. [A-1382]

FLATS FOR SALE
■ నవయుగ ఎస్టేట్స్ వారి సమృద్ధి ప్రాజెక్ట్ నందు 3BHK ఫ్లాట్స్, మోడల్ హౌస్ రడీగా ఉన్నది అమ్మకానికి కలవు. డిసెంబరులో Handover ఇవ్వబడును. సంప్ర॥ మారుతినగర్ 2వ క్రాస్, గణేష్ హోటల్ వెనుక, అనంతపురము. సెల్ : 9440266241, 9535243243. [A-6209]

SERVICES
■ షూరిటీ, సెక్యూరిటీ, వ్యక్తిగత, వ్యాపార, వ్యవసాయంపై అతి తక్కువ వడ్డీతో రుణం ఇవ్వబడును. Mr. Rohit Wonder Capital PH: 9041114468 [W-788953]

WANTED
■ మా ఆఫీసులో వర్క్ చేయుటకు లేడీ టెలి కాలర్స్ కావలెను.Q:10th, జీతం:7000 to 15000 + ఇన్సెంటివ్స్. Cont:Cell:9133223529. [A-1364]
■ అనంతపూర్ మరియు ధర్మవరం నందు గల MNC కంపెనీలో Work చేయడానికి బాయ్స్ / గర్ల్స్, కావలెను. Cont:6281792344, ATP. [A-1363]
■ WANTED Female Partner, packing Unit for Namkeens, kiranam items. For details CONTACT Urgently. Cell:90521 84718. [L-781156]
■ విజయవాడలో ఇంటి దగ్గరే ఉండి పేషెంట్లను చూసుకొనుటకు మెడికల్ అనుభవం ఉన్న M/F కేర్‌టేకర్ / నర్సులు కావలెను. రూమ్ + భోజనం + మంచి జీతం. ✆ 91608 35559, 78158 35561 [B-487]
■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K , Ph: 9160900024/ 9640400073 [HA-896]
■ మీరు ఉన్న చోటు నుండి డిజిటల్‌గా వర్క్ చేస్తూ ప్రముఖ గ్లోబల్ కంపెనీలో అధిక ఆదాయం సంపాదించవచ్చు. పార్ట్ / ఫుల్ టైం 100% ఎటువంటి ఫీజులు లేవు. సంప్ర : 99595 43389 [V-797061]

■ ATP లో జాబ్ చేయుటకు Q:10th-PG యువతీ యువకులకు క్రెడిట్ కార్డు సెక్షన్ లో బ్యాంకు జాబ్స్ కలవు. స్పాట్ జాయినింగ్. 9441185663, 9441977101. [A-1362]
■ ATP ప్రముఖ సంస్థలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 2నెలలు ఉచిత ట్రైనింగ్ తో పాటు మంచి జీతం + ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. సంప్ర:8143256813. [A-1359]
■ అనంతపురములో ప్రముఖ కళాశాల యందు పనిచేయుటకు అనుభవం కల JL in Maths, Physics, Chemistry, English లెక్చరర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర ॥ 9948567527, 9490859421 [A-7361]
■ Wanted:(1)Field Superviser for Fruits & Vegetables- Procurement @Fresh cart Agro(p)Ltd, Kld road, ATP. (interview: 25/11/2023) Cell : 8143697965,9346612228. [A-1383]
■ అనంతపురము టౌన్, మారుతి నగర్‌లో నవయుగ ఎస్టేట్స్ వారి సమృద్ధి అపార్ట్‌మెంట్ ప్రాజెక్ట్ - సైట్‌లో పనిచేయుటకు సైట్ సూపర్‌వైజర్లు కావలెను. సంప్రదించండి : 9535243243, 9440266241. [A-6208]
■ మేనేజర్స్ కావలెను. పామిడి & గోరంట్ల గ్రామాల్లోని రెడీమేడ్ షాప్స్ నందు క్యాష్ మేనేజర్లు కావలెను. జీతం : ₹ 20 వేలు + కమీషన్ ఇవ్వబడును. షాప్ టైమింగ్స్ : 8-30 AM to 8-30 PM విద్యార్హత అవసరం లేదు. వ్యాపారానుభవం గల 25-45 సం॥ వయస్సు కల్గిన పురుషులు. సంప్ర : 8341728828. [A-1372]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.